ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పట్టణీకరణ వల్ల జనాభా పెరుగుదల , భవిష్యత్ నీటి అవసరాలు వంటి సవాళ్లపై పట్టణ స్థానిక సంస్థలకు అవగాహన కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , బెల్జియం ప్రధానమంత్రి బార్ట్ డి వీవర్ తో ఈరోజు న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

3. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ ఈరోజు ముంబైలో బ్యాంకులు , రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్ల తో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

4. UAE లోని దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మహిళల T-20 క్రికెట్ ఆసియా కప్‌లో ఈరోజు భారత్, హాంకాంగ్ జట్లు తలపడతాయి.

**PM JAL SHAKTI**

పట్టణీకరణ వల్ల జనాభా పెరుగుదల , భవిష్యత్ నీటి అవసరాలు వంటి సవాళ్లపై పట్టణ స్థానిక సంస్థలకు అవగాహన కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. పట్టణ స్థానిక సంస్థల కోసం చింతల్ శిబిరాలను నిర్వహించాలని సూచించారు. నిన్న జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ జల శాఖ సదస్సు ముగింపు సమావేశానికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నీటిని ఆదా చేసే సాంకేతికతలను మరింతగా అవలంబించాలని పిలుపునిచ్చారు. భారతీయ తయారీదారులు ,

భాగస్వాములు సమర్ధవంతమైన పరిష్కారాలను అభివృద్ధి చేసి , వాటిని విస్తరించేందుకు ప్రత్యేక ప్రదర్శనలు, కార్యశాలలను నిర్వహించాలని ప్రధానమంత్రి సూచించారు. రెండు రోజుల పాటు జరిగిన విస్తృత చర్చలను ప్రధానమంత్రి అభినందించారు. ఈ సమావేశం నుండి వెలువడిన కార్యాచరణ అంశాలను నిరంతర సమీక్ష, అభ్యసన ప్రక్రియ ద్వారా కొనసాగించాలని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.

NSD

**BELGIUM PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , బెల్జియం ప్రధానమంత్రి బార్ట్ డి వీవర్ తో ఈరోజు న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు, ప్రాంతీయ, అంతర్జాతీయ సవాళ్లపై ఇరువురు నేతలు చర్చిస్తారు. ఆ దేశ రక్షణ మంత్రి థియో ఫ్రాంకెన్ తో సహా నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్న బెల్జియం ప్రధానమంత్రి భారత్ లో మూడు రోజుల పాటు పర్యటిస్తారు. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత పరిశ్రమ వ్యాపార సమాఖ్య సమావేశంలో వీవర్ కీలకోపన్యాసం చేస్తారు. ఈ పర్యటన భారత్- బెల్జియం భాగస్వామ్యంతో పాటు , వాణిజ్యం, పెట్టుబడి, రక్షణ, భద్రత, పునరుత్పాదక ఇంధనం వంటి పరస్పర ఆసక్తి గల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేసేందుకు అవకాశం కల్పిస్తుందని మా ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు.

NSD

**BRICS IP MEETING**

బ్రిక్స్ దేశాల మేధో సంపత్తి కార్యాలయాల అధిపతుల 18వ సమావేశం రెండవ రోజు నిన్న న్యూఢిల్లీలో జరిగింది. 'స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే ఈ ఏడాది బ్రిక్స్ ఇతివృత్తానికి అనుగుణంగా అధిపతులు చర్చలు జరి పారు. ఐపీ చట్రాలు సాంకేతిక స్థితిస్థాపకతను , సుస్థిర ఆర్థిక వృద్ధిని ఎలా ప్రోత్సహిస్తాయో ఈ సందర్భంగా చర్చించారు. ఐపీ బ్రిక్స్ కూటమిలో ప్రాజెక్టుల సమర్థవంతమైన అమలు , సహకారం, సమన్వయ యంత్రాంగాల ప్రాముఖ్యత , పురోగతి సమీక్షపై బ్రిక్స్ ఐపీ కార్యాలయాల

అధిపతులు ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రపంచ ఆవిష్కరణ , సృజనాత్మకత, ఆర్థిక అభివృద్ధికి కీలక చోదకంగా ఉన్న మేధో సంపత్తి రంగంలో బహుపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ ఉమ్మడి నిబద్ధతను అధికారులు పునరుద్ఘాటించారు.

NSD

**SITHARAMAN - NORTH COROLIN**

యూరోపియన్ యూనియన్, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి , పలు ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో తన ఆర్థిక భాగస్వామ్యాలను మరింతగా పెంపొందించుకు నేందుకు భారత్ ముందడుగు వేసింది. ఆప్రిల్ లో జరిగిన జీ 20 సమావేశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధిక పెట్టుబడులు , పటిష్టమైన సప్లై చైన్లు , అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల విస్తృతి కోసం వినియోగించుకున్నారు. జీ 20 ఆర్థిక మంత్రులు , కేంద్ర బ్యాంక్ గవర్నర్ల సమావేశం సందర్భంగా సీతారామన్ పలు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. యూరోపియన్ ఎకానమీ అండ్ ఫైనాన్షియల్ అఫైర్స్ కమిషనర్ వాల్డిస్ డొంబ్రోవ్స్కిస్ తో జరిపిన చర్చల్లో, భారత్-ఈయూ ఆర్థిక, ద్రవ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిపారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాతో జరిగిన ప్రత్యేక సమావేశంలో , 1.5 బిలియన్ డాలర్ల అభివృద్ధి విధానాన్ని సీతారామన్ స్వాగతించారు. దేశంలో గ్లోబల్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి ప్రపంచ బ్యాంకు గ్రూపుతో భారత్ చేస్తున్న సహకారాన్ని కూడా సీతారామన్ ప్రముఖంగా ప్రస్తావించారు.

NSD

**SHIVRAJ SINGH – SHG**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ ఈరోజు ముంబైలో బ్యాంకులు , రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్ల తో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. స్వయం సహాయక బృందాలకు పంపిణీ చేసే సగటు మొత్తాన్ని పెంచేందుకు , వ్యక్తిగత సంస్థల రుణ పోర్ట్ ఫోలియోను రెట్టింపు చేయడంపై ఈ సమావేశం దృష్టి సారిస్తుంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం స్థాయిలో సహకార రుణ వ్యవస్థ పాత్రను

బలోపేతం చేయడం ద్వారా , దీర్ఘకాలంగా పేరుకుపోయిన రుణ మంజూరు , సకాలంలో నిధుల పంపిణీకి పరిష్కారం కనుగొనేందుకు ఈ సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి భారత రిజర్వ్ బ్యాంక్ , ఆర్థిక సేవల విభాగం , ప్రభుత్వ రంగ బ్యాంకులు , ప్రైవేట్ రంగ బ్యాంకులు , ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, నాబార్డ్, PFRDA, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్లు , ఇతర కీలక భాగస్వామి సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు హాజరవుతారని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

NSD

**RIJIJU - NAM SUMMIT**

సెర్బియా రాజధాని బెల్గ్రేడ్ లో జరిగిన అలీనోద్యమ శిఖరాగ్ర సమావేశానికి అనుబంధంగా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నిన్న పలు దేశాల నేతలతో వరుస ద్వైపాక్షిక సమావేశాలు జరిపారు. కీలకమైన రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడం, భాగస్వామ్యాన్ని విస్తృతం చేయడంపై ఈ సమావేశాలు దృష్టి సారించాయి. ఈ సమావేశాల సందర్భంగా మంత్రి కిరణ్ రిజిజు సౌదీ అరేబియా విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి వాలీద్ A.M ఇల్కరీజితో చర్చలు జరిపారు. న్యూఢిల్లీ , భారత్ ల మధ్య చారిత్రాత్మక సంబంధాలను బలోపేతం చేస్తూ , పరస్పర ఆసక్తిగల రంగాలలో భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసే మార్గాలను అన్వేషించేందుకు ఇరువురు నేతలు చర్చలు జరిపారు. కేంద్ర మంత్రి సెర్బియా అధ్యక్షుడు అనా బ్రెనాబిక్ తో సమావేశమై , భారత్ - సెర్బియా ప్రజల సంబంధాలు , ఇరుదేశాల శాసన దౌత్య ప్రాముఖ్యతను చర్చించారు. కిరణ్ రిజిజు అంగోలా విదేశీ వ్యవహారాల మంత్రి టెట్ ఆంటోనియోతో సమావేశమై , ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు.

NSD

**UP - HPV VACCINATION**

ఉత్తర ప్రదేశ్‌లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించే లక్ష్యంతో, ఈరోజు నుంచి ఈనెల 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రత్యేక HPV టీకా కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 75 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం కింద , 14 ఏళ్ల

వయస్సు గల సుమారు 10 లక్షల మంది అర్హులైన కౌమార బాలికలకు హెచ్‌పివి టీకా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం సమయంలో అర్హులైన బాలికలు , వారి తల్లిదండ్రులు ముందుకు వచ్చి టీకా వేయించుకోవాలని లక్నో ముఖ్య వైద్య అధికారి డాక్టర్ ఎన్.బి. సింగ్ విజ్ఞప్తి చేశారు.

NSD

**CRICKET - WOMEN'S ASIA CUP**

మహిళల క్రికెట్‌లో , UAE లోని దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఈరోజు జరిగే T-20 ఆసియా కప్‌లో గ్రూప్ A లోని రెండవ మ్యాచ్ లో భారత్ , హాంకాంగ్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన మ్యాచ్ లో థాయ్‌లాండ్ పై 94 పరుగుల భారీ విజయంతో భారత మహిళల జట్టు తమ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈరోజు జరిగే మ్యాచ్ లో విజయం సాధిస్తే , హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ప్రస్తుతం జరుగుతున్న ఎనిమిది జట్ల టోర్నమెంట్‌లో సెమీఫైనల్స్ కి చేరుకుంటుంది. నిన్న రాత్రి దుబాయ్‌లో జరిగిన గ్రూప్ B మ్యాచ్ లో శ్రీలంక 75 పరుగుల తేడాతో ఇండోనేషియాపై విజయం సాధించింది.

NSD

**WORLD ARCHERY PARA SERIES**

భారత్ తొలిసారిగా హ్యుందాయ్ ప్రపంచ ఆర్చరీ పారా సిరీస్ కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఎల్లుండి నుండి ఈనెల 9 వరకు అహ్మదాబాద్ లోని సబర్మతి రివర్‌ఫ్రంట్ లో ఈ సిరీస్ జరగనుంది. ఇందులో 20 దేశాల నుండి 100 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారు. జూన్ 30 నుండి జులై 4 వరకు బ్యాంకాక్, చెకియాలోని నోవ్ మెస్టోలో జరిగిన పోటీల తర్వాత , 2026 సిరీస్‌లో ఇది మూడవ దశ. నాలుగవది, చివరి దశ అక్టోబర్ లో చిలీలోని శాంటియాగోలో జరుగుతుంది.

NSD

**IMD-WEATHER**

తూర్పు మధ్యప్రదేశ్ ప్రాంతంలో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు, అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, విదర్భ, పశ్చిమ

ఉత్తర ప్రదేశ్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎమ్‌డీ పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో జమ్మూ కాశ్మీర్, లడఖ్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**SHUKLA** **MP-I**

**03.09.2026**

**PM - JAL SHAKTI**

Prime Minister Narendra Modi has called for sensitising Urban Local Bodies to the challenges arising from urbanisation, including population growth and future water requirements, and suggested organising similar Chintan Shivirs for Urban Local Bodies. Mr Modi chaired the valedictory session of the two-day National Departmental Summit on Water, organised by the Ministry of Jal Shakti yesterday. He called for greater adoption of water-saving technologies. He also suggested dedicated exhibitions and workshops, including exposure to global best practices, to enable Indian manufacturers and stakeholders to develop and scale efficient solutions.

Prime Minister appreciated the intensive two-day deliberations and emphasised that the actionable and time-bound action points emerging from the Summit should be pursued through a continuous process of review and learning. He suggested that the Summit should not remain a one-time exercise and called for a continuous process of review and follow-up.

Emphasising Jan Bhagidari, Mr Modi suggested promoting "Jal Utsav" to create greater awareness among people. Prime Minister called for making de-silting a regular programme and developing clear criteria and SOPs for de-silting. On dam safety, he stressed rigorous preparedness before every monsoon, adherence to prescribed precautions and creating awareness among school students, including through suitable incorporation in educational curricula.

Prime Minister further called for strengthening knowledge and capacity on water management and governance in universities and higher educational institutions. He suggested structured inter-State study-visits involving public representatives, officials and farmers to facilitate practical learning and replication of successful interventions.

Prime Minister called for robust water data governance, with water-

sector data brought together, systematically managed, analysed and effectively utilised. He recommended the use of AI for data collection and analysis through a uniform format. He also stressed anticipatory and integrated planning to address water scarcity through suitable utilisation of treated water for agriculture and industrial purposes.

**CB/SUPARNA/AKSHIT/0545**

**SHUKLA MP-I 03.09.2026**

**BELGIUM PM VISIT**

Prime Minister Narendra Modi and Prime Minister of Belgium, Bart De Wever, will hold bilateral talks in New Delhi today. Both leaders will discuss the entire spectrum of bilateral relations, as well as regional and global issues of mutual interest. The Belgian Prime Minister arrived in the national capital last night on a three day visit to India. Prime Minister De Wever is being accompanied by Belgian Minister of Defence, Theo Francken. This is his first visit to India since taking office in February last year. The visiting dignitary will also deliver a keynote address at a Confederation of Indian Industry business event, in the context of the India-EU Free Trade Agreement. Our correspondent reports that the visit will provide an opportunity to further strengthen the India-Belgium partnership and advance cooperation in areas of mutual interest, including trade and investment, defence and security, and renewable energy.

**(VC ENG SUPARNA/HINDI SHIVANG)**

***India and Belgium share historical ties spanning over three centuries. Belgium was among the first European countries to establish diplomatic relations with independent India, in September 1947. Belgium is an important economic partner for India in Europe. Bilateral trade reached over 13 billion dollars in 2025-26. Diamond trade, with Antwerp as a major global diamond hub, remains a significant component of bilateral commerce. Belgium is also an important source of investment in India. FDI inflows from Belgium amounted to approximately 4.2 billion dollars between April 2000 and December 2025. Science, technology and Innovation cooperation is an important pillar of the partnership and India and Belgium have developed cooperation in renewable energy, clean technologies and sustainability. Defence cooperation is also emerging as an important new dimension of the partnership, reflecting the***

***diversification of bilateral ties into strategic and security-related areas. Belgium's appointment of a Defence Attaché in New Delhi reflects this intent of deepening cooperation in defence. The Indian diaspora is an important bridge between the two countries with around 35 thousand people of Indian origin in Belgium, contributing substantially to economic, social and cultural life in that country*****. Suparna Saikia, Akashvani News, Delhi.**

**CB/Suparna/0419**

**SHUKLA MP-I 02.09.2026**

**SHIVRAJ SINGH-SHG**

Union Agriculture and Rural Development Minister Shivraj Singh will chair a high-level meeting with Banks and State Rural Livelihoods Missions (SRLMs) in Mumbai today. The meeting will focus on doubling the individual enterprise credit portfolio to enhance the average quantum of disbursement to Self Help Groups. The meeting will seek to find a solution against longstanding loan sanction and time disbursement of sums by strengthening the role of the cooperative credit structure at the District Central Cooperative Bank (DCCB) and Primary Agricultural Credit Society (PACS) level.

Ministry of Rural Development said in a statement that the meeting will be attended by senior representatives from the Reserve Bank of India, the Department of Financial Services, Public Sector Banks, Private Sector Banks, Regional Rural Banks, Cooperative Banks, NABARD, PFRDA, Central Ministries, State Rural Livelihoods Missions and other key stakeholder institutions.

The Ministry is implementing the Deendayal Antyodaya Yojana-National Rural Livelihoods Mission (DAY-NRLM), one of the flagship programmes of the Government for building community-based institutions in rural areas and linking them with sustainable livelihoods. Over the past one and a half decades, the Mission has mobilised more than 10 crore rural women into over 93 lakh Self Help Groups (SHGs) and their federations. The banking sector has been a key partner in this journey, with cumulative credit disbursement of over 13.67 lakh crore rupees to SHGs, backed by consistently high repayment discipline.

By implementing Deendayal Antyodaya Yojana-National Rural Livelihoods Mission (DAY-NRLM), the ministry of rural development also aims to nurture women-led enterprises, strengthen their access to finance

and support their transition into sustainable rural businesses.

CB/**ABHINAV/SUPARNA/0456**

**JEETENDRA** **NP-II** **02.09.2026**

**SITHARAMAN-NORTH CAROLINA**

India has moved to deepen its economic partnerships with the European Union, the World Bank, the International Monetary Fund, and several major economies. Finance Minister Nirmala Sitharaman used the G20 meeting in Asheville to seek greater investment, stronger supply chains, and wider access to advanced technologies. Sitharaman held a series of bilateral meetings on the sidelines of the G20 Finance Ministers and Central Bank Governors Meeting. In talks with European Commissioner for Economy and Financial Affairs Valdis Dombrovskis, the two sides discussed strengthening the India-EU Economic and Financial Partnership.In a separate meeting with World Bank President Ajay Banga, Sitharaman welcomed the speedy processing of $1.5 billion in Development Policy Financing. The two sides discussed giving a larger role to the Multilateral Investment Guarantee Agency in India.Sitharaman also highlighted India’s collaboration with the World Bank Group to establish a Global Digital Public Infrastructure Knowledge Hub in the country. Sitharaman and IMF Managing Director Kristalina Georgieva reviewed the global economic outlook and India’s growth trajectory during their meeting, according to a media statement.Her meeting with South Korean Deputy Prime Minister and Finance Minister Koo Yun-cheol focused on investment, critical minerals, and resilient supply chains.

IANS/2347HRS

**SHUKLA** **MP-I** **03.09.2026**

**UP-HPV VACCINATION**

In Uttar Pradesh, a special HPV vaccination campaign aimed at preventing cervical cancer will be conducted across state from today till 17th of this month. The campaign will be held in all 75 districts of the state. Around 10 lakh eligible adolescent girls in the 14-year age group are being targeted for HPV vaccination under the drive. Lucknow Chief Medical Officer Dr. N. B. Singh has appealed to eligible girls and their parents to come forward and get the vaccine administered during the campaign. The

HPV vaccine is an important preventive measure against cervical cancer.

**CB/OM**

**AWASTHI/LUCKNOW/MAIL/0458**

**SHUKLA MP-II 03.09.2026**

**CRICKET-WOMEN'S ASIA CUP**

In Women's Cricket, India will take on Hong Kong in their second Group A match in the Twenty-20 Asia Cup at Dubai International Stadium in UAE today. The match will begin at 8 PM Indian Standard Time. The Women in Blue opened their campaign with a convincing 94-run win over Thailand in Dubai on Sunday. A victory over Hong Kong will help the Harmanpreet Kaur-led side secure a place in the semifinals of the ongoing eight-team tournament. Last night, Sri Lanka defeated Indonesia by 75 runs in the Group 'B' match in Dubai. After posting 124 for the loss of seven wickets in the stipulated 20 overs, Sri Lanka bowled Indonesia out for just 49 runs in 18.3 overs. Earlier, Indonesia Women won the toss and opted to Bowl. For Sri Lanka, Chamari Athapaththu was declared Player of the Match, who took seven wickets.

**CB/CRICBUZZ/0429**

**SHUKLA MP-I 03.09.2026**

**IMD - WEATHER**

The India Meteorological Department (IMD) has issued red color warning for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over East Madhya Pradesh today. While IMD also predicted heavy to very heavy rainfall in the region till Saturday. The weather agency added that, Sub Himalayan West Bengal, Sikkim, Vidarbha and Uttar Pradesh will experience heavy to very heavy rainfall in the next three days. While several places over Delhi, Punjab, Haryana, Himachal Pradesh, Uttarakhand, Chandigarh, Bihar, Chhattisgarh, and West Madhya Pradesh are also expected to witness heavy rainfall during the next two days. The Met Department further predicted thunderstorms, accompanied with lightning and gusty winds over Andhra Pradesh, Jammu and Kashmir, Ladakh, Maharashtra, Odisha, Andhra Pradesh, Telangana, and Interior Karnataka today.

**VISHNU/0712**